28-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - పావనముగా అయ్యేందుకు మీ స్వధర్మములో ఉండండి మరియు అశరీరులుగా అయ్యి ఒక్క తండ్రిని స్మృతి చేయండి"

ప్రశ్న:- ఏ విధి ద్వారా కొత్త విద్యార్థులపై జ్ఞానపు రంగు అంటుకోగలదు?

జవాబు:- వారిని మొట్టమొదట ఏడు రోజుల భట్టీలో కూర్చోబెట్టండి. నియమం ఏమిటంటే - ఎవరైనా వచ్చినప్పుడు వారి ద్వారా ఫార్మ్ నింపించండి. మొదట ఏడు రోజులు భట్టీలో కూర్చోవాలి, అప్పుడు పూర్తి రంగు అంటుకుంటుంది. భ్రమరములైన మీరు జ్ఞానాన్ని భూ-భూ చేసి తమ సమానంగా తయారుచేస్తారు. మీకు తెలుసు - ఇప్పుడు దేవతా ధర్మం యొక్క అంటు కట్టడం జరుగుతుంది. ఎవరైతే ఈ వంశానికి చెందిన ఆత్మలు ఉంటారో, వారు మహా-రోగుల నుండి నిరోగులుగా అయ్యే పురుషార్థంలో నిమగ్నమవుతారు.

పాట:- సభలో జ్యోతి వెలిగింది... (మెహఫిల్ మే జల్ ఉఠీ షమా...)

ఓం శాంతి. పిల్లలకు ఓం శాంతి యొక్క అర్థమునైతే వివరించడం జరిగింది. ఓం అనగా అహమ్. అహమ్ ఎవరు? ఆత్మ మరియు ఇవి నా శరీరము యొక్క కర్మేంద్రియాలు. ఆత్మ స్వధర్మమే సైలెన్స్ (శాంతి). ఆత్మ ఎవరి సంతానము? పరమపిత పరమాత్ముని సంతానము అని అంటారు. వారు కూడా సైలెన్స్ (శాంతస్వరూపులు). ఆత్మలు సైలెన్స్ వరల్డ్ శాంతిధామంలో ఉంటాయి. మళ్ళీ పాత్రను అభినయించేందుకు టాకీ వరల్డ్ (మాటల ప్రపంచం) లోకి వస్తాయి. ఇప్పుడు అనంతమైన తండ్రి అంటారు - ఓ పిల్లలూ, మీ స్వధర్మంలో ఉండండి. అశరీరులుగా అయ్యి కూర్చోండి. తండ్రిని స్మృతి చేయండి. ఆ తండ్రిని దీపము అని కూడా అంటారు. ఇప్పుడు ఇది పతిత మనుష్యుల సభ. ఈ సమయంలో ఇది పతిత ప్రపంచము. మనుష్యమాత్రులు పతితులుగా ఉన్నారు. సత్యయుగంలో భారత్ పావనముగా ఉండేదని అర్థం చేయించడం జరిగింది. గృహస్థ ధర్మము అని అంటారు, దానిని సుఖధామము అని అంటారు. భారత్ పావనంగా ఉండేది, ఇప్పుడు పతితంగా ఉంది. ఇది దుఃఖధామము. ఈ చక్రం తిరుగుతూ ఉంటుంది. ఇప్పుడు ఇది కళ్యాణకారీ సంగమయుగము, పతిత మనుష్య సృష్టిని పావనంగా తయారుచేసేందుకు ఇప్పుడు ఈ పతిత మనుష్య సృష్టిపైకి తండ్రికి రావాల్సి వస్తుంది. పాత ప్రపంచం నుండి కొత్త ప్రపంచంగా రచయిత అయిన తండ్రియే తయారుచేస్తారు, వారిని పరమపిత పరమాత్మ అని అంటారు. భక్తులందరికీ భగవంతుడు ఒక్కరే. కావున తండ్రి అంటారు - నేను కూడా పతిత ప్రపంచంలోకి, పతిత శరీరంలోకి రావాల్సి వస్తుంది. భారత్ ను దైవీ రాజ్యంగా తయారుచేసేందుకు నేను పరంధామం నుండి ఒకేసారి వస్తాను. ఈ ప్రపంచ చరిత్ర-భౌగోళికాల గురించి ఎవరికీ తెలియదు ఎందుకంటే అందరూ నాస్తికులుగా ఉన్నారు. ఆస్తికులైన మనుష్యులు ఒక్కరు కూడా లేరు. తండ్రిని తెలుసుకోని కారణంగా అనాథలుగా అయిపోయారు. పరస్పరంలో కొట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉంటారు. ఇంటింట్లో ఎంత అశాంతి ఉంది! సత్యయుగ ఆదిలో ఒకే సర్వశక్తివంతమైన దేవీ-దేవతా రాజ్యం ఉండేది, సుఖధామం ఉండేది, మళ్ళీ అది దుఃఖధామంగా ఎలా అయ్యింది అన్నది ఎవరికీ తెలియదు.

జ్ఞానము బ్రహ్మా పగలు. భక్తి బ్రహ్మా రాత్రి. జ్ఞానము, భక్తి మరియు వైరాగ్యము అని సన్యాసులు అంటారు. ఇప్పుడు వారు ఇళ్ళు-వాకిళ్ళను వదిలి అడవులలోకి వెళ్ళిపోతారు. వైరాగ్యం వచ్చేస్తుంది. అది రజోగుణీ సన్యాసము, ఇది సతోప్రధాన సన్యాసము. ఈ పాపాత్ముల ప్రపంచంలో పుణ్యాత్ములు ఒక్కరు కూడా లేరు. కావున ఈ ఆట అంతా భారత్ పైనే ఉంది. భారత్ బంగారు పిచ్చుకగా ఉండేది. భారత్ లో బంగారము మరియు వజ్రాలు చాలా ఎక్కువగా ఉండేవి. బంగారు మహళ్ళు తయారయ్యేవి మరియు వజ్ర-వైఢూర్యాలతో పొదగబడి ఉండేవి. ఇప్పుడైతే భారత్ గవ్వలా అయిపోయింది. మళ్ళీ దానిని వజ్రం వలె తండ్రే తయారుచేస్తారు. మనం మనుష్యుల నుండి దేవతలుగా అవుతున్నామని మీకు తెలుసు. ఇప్పుడు ఆ తండ్రి పతితుల సభలోకి వచ్చారు. పతితపావని గంగా అని మనుష్యులు భావిస్తారు, స్నానం చేసేందుకు వెళ్తారు. అయినా కానీ ఎవరూ పాపాత్ముల నుండి పుణ్యాత్ములుగా అవ్వరు. మళ్ళీ ప్రతి సంవత్సరము వెళ్ళి గంగా స్నానాలు చేస్తారు. ఈ సమయంలో ఎవరూ పావనులుగా లేరు. ఎప్పటివరకైతే పావనంగా తయారుచేసే తండ్రి రారో అప్పటివరకూ పావనులుగా అవ్వలేరు. గీతా భగవంతుడు పావనంగా తయారుచేస్తారు. ఆ భగవంతుడు ఒక్కరే ఆత్మలందరికీ తండ్రి. అలాగని భక్తులందరూ భగవంతుడు లేక భగవంతుడు సర్వవ్యాపి అని

కాదు. ఈ విధంగా భగవంతుడిని నింద చేస్తారు అందుకే యదా యదాహి... అని అంటారు. భారత్ కొరకే ఈ విధంగా గాయనం చేయబడింది. ఏ తండ్రి అయితే వచ్చి భారత్ ను వజ్ర సమానంగా తయారుచేస్తారో, వారిని ఎంతగా నిందలపాలు చేస్తారు. ఋషులు-మునులు - రచయిత మరియు రచన అనంతము లేక నేతి-నేతి (తెలియదు-తెలియదు), మాకు తెలియదు అని అంటూ వచ్చారు. మరియు ఈరోజుల్లోని మనుష్యులు వారిని సర్వవ్యాపి అని అనేస్తారు. తండ్రి అంటారు - ఎప్పుడైతే ఇలా అయిపోతారో అప్పుడు నేనొచ్చి పాపాత్ములను నుండి పుణ్యాత్ములుగా, దేవతలుగా తయారుచేస్తాను. సర్వుల సద్గతిదాత ఒక్కరే. వారే వచ్చి పతితుల నుండి పావనులుగా తయారుచేసి యోగ్యులుగా తయారుచేస్తారు. పిల్లలకు వారసత్వాన్ని ఇస్తారు. లౌకిక తండ్రి నుండి అల్పకాలిక వారసత్వం లభించింది. అనంతమైన తండ్రి అంటారు - నేను మీకు 21 జన్మల కొరకు పవిత్రత, శాంతి మరియు సుఖం యొక్క వారసత్వాన్ని ఇస్తాను, దానిని లౌకిక తండ్రి ఇవ్వలేరు. వారు తండ్రి కూడా, శిక్షకుడు కూడా, జ్ఞానసాగరుడు కూడా. తండ్రి మహిమ చాలా ఉన్నతమైనది, వారు మనుష్య సృష్టి యొక్క బీజరూపుడు కూడా. ఇది మనుష్య సృష్టి యొక్క వెరైటీ ధర్మాల వృక్షము. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము సత్యయుగానికి సంబంధించింది. దాని నుండి మళ్ళీ ఇతర ధర్మాలు వెలువడతాయి. ఇప్పుడు మీరు బ్రాహ్మణ ధర్మానికి చెందినవారిగా అయ్యారు. ఇంతకుముందు శూద్ర ధర్మం వారిగా ఉండేవారు. ఇప్పుడు బ్రాహ్మణుల నుండి మళ్ళీ దేవతలుగా, మళ్ళీ క్షత్రియులుగా అవుతారు. ఈ 84 జన్మల చక్రాన్ని తిరగవలసి ఉంటుంది. సత్యయుగంలో కూడా మొట్టమొదట మీరు వస్తారు. ఆత్మ, పరమాత్మ చాలా కాలం వేరుగా ఉన్నారు... అని అంటూ ఉంటారు కూడా. పాటలో కూడా - నలువైపులా తిరిగి వచ్చాము అయినా ప్రతి క్షణం దూరంగా ఉన్నాము అనగా తండ్రిని కలుసుకోలేకపోయాము అని విన్నారు.

ఇప్పుడు ఇది రావణ రాజ్యము. రామ రాజ్యము దైవీ రాజ్యము. స్వర్గము-నరకము ఇక్కడే ఉన్నాయని మనుష్యులు భావిస్తారు. కానీ అలా జరగదు. మనుష్యులు మరణిస్తే స్వర్గస్థులయ్యారు అని అంటారు, అంటే తప్పకుండా నరకంలో ఉండేవారని అర్థము. కావున తప్పకుండా నరకంలోనే పునర్జన్మలు తీసుకోవాల్సి ఉంటుంది. మనుష్యులకు అనేక మతాలు ఉన్నాయి. అవి ఒకదానితో ఒకటి కలవవు. అనేక రకాల ద్వైత మతాలు ఉన్నాయి. అర్ధకల్పం భారత్ లో దైవీ మతము ఉండేది. ఇప్పుడు అసురీ మతము ఉంది. భారతవాసులు ఏ భగవంతుడినైతే తలచుకుంటారో, ఆ పారలౌకిక తండ్రి గురించి తెలుసుకోవాలి కదా. ఇప్పుడు భారత్ గవ్వలా ఉంది. దీనిని వజ్ర సమానంగా తయారుచేయాలి. గాంధీ మరియు నెహ్రూ కూడా - భారత్ లో వరల్డ్ ఆల్మైటీ అథారిటీ రామరాజ్యము ఉండాలని కోరుకునేవారు. ఒకానొక సమయంలో భారత్ లో ఉండేది, ఇప్పుడు లేదు అని భావిస్తారు, అందుకే రామ రాజ్యము కోసం ప్రయత్నిస్తారు. కానీ ఇది మనుష్యులెవరి చేతిలోనూ లేదు. మీరు బ్రాహ్మణులు, ప్రజాపిత బ్రహ్మ యొక్క సంతానము. నిరాకార ఆత్మలు పరమపిత పరమాత్ముని సంతానము. వారసత్వము బ్రహ్మకుమారులు-కుమారీలకు లభిస్తుంది. బ్రహ్మకు కూడా శివబాబా నుండే వారసత్వం లభిస్తుంది. వీరు కూడా మీకు సోదరుడు అయినట్లు. పిల్లలందరూ సోదరులు కావున తప్పకుండా ఆత్మలందరికీ తండ్రి ఒక్కరే ఉన్నారు. ఇప్పుడు బ్రహ్మ ముఖవంశావళి బ్రాహ్మణులైన మీరు పరస్పరం సోదరీ-సోదరులు అవుతారు. మీకు తాతగారి నుండి వారసత్వం లభిస్తుంది. తాతగారి వారసత్వంపై ఆత్మలందరికీ హక్కు ఉంది. స్త్రీ శరీరంలో ఉన్నా కానీ, పురుష శరీరంలో ఉన్నా కానీ హక్కు ఉంటుంది. లౌకిక తాతగారి వారసత్వం కేవలం కొడుకులకే లభిస్తుంది. వీరు అనంతమైన తండ్రి కదా. భారతవాసులకు సత్య- త్రేతాయుగాలలో అనంతమైన తండ్రి నుండి 21 తరాలు అపారమైన సుఖం లభించి ఉంది. 84 జన్మల చక్రం గురించి మీరిప్పుడు అర్థం చేసుకున్నారు. తండ్రి అంటారు - మిమ్మల్ని అందరినీ తీసుకువెళ్ళడానికి నేను మార్గదర్శకునిగా అయి వచ్చాను. మీరే మొట్టమొదట వచ్చారు. ఇప్పుడు చివర్లో కూడా మీరే ఉన్నారు. మళ్ళీ మీరే మొట్టమొదట మనుష్యుల నుండి దేవతలుగా అవ్వనున్నారు. దేవీ-దేవతా ధర్మం వారే 84 జన్మలు తీసుకుంటారు. ఆ తర్వాత నంబరువారుగా అందరి జన్మలు తగ్గిపోతూ ఉంటాయి. ఇతర ధర్మాల వారివి తప్పకుండా తక్కువ జన్మలే ఉంటాయి. ఇప్పుడు ఆ ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం లేదు. అది మళ్ళీ స్థాపనవుతుంది. ఇబ్రహీం మళ్ళీ ఎప్పుడు వస్తారు? క్రైస్టు ఎంత సమయం తర్వాత వస్తారు? మీకు తెలుసు. ఈ ప్రపంచ చరిత్ర-భౌగోళికాల గురించి మనుష్యులకే తెలుస్తుంది కదా. తండ్రి అర్థం చేయిస్తారు - ఎప్పుడైతే అందరూ పాపాత్ములుగా అవుతారో, అప్పుడు నేనొచ్చి పుణ్యాత్ములుగా తయారుచేస్తాను. ఎవరైతే కల్పక్రితం అలా తయారయ్యారో వారి యొక్క అంటు కడుతున్నాను. సత్యయుగంలో ఒకే ధర్మము ఉండేది. ఇప్పుడు కలియుగంలో అనేక ధర్మాలు ఉన్నాయి. పతిత ఆత్మల సభ ఉంది. అందరినీ పావనంగా తయారుచేసేందుకు తండ్రి వస్తారు. సద్గతిని ఇచ్చేవారు వారొక్కరే. మాయా రావణుడు దుర్గతి కలిగిస్తాడు అందుకే దేవతల ఎదురుగా వెళ్ళి - నిర్గుణుడినైన నాలో ఏ గుణాలూ లేవు అని పాడుతారు. తండ్రి వచ్చి పతితుల నుండి పావనులుగా చేసి దైవీ గుణాల కలవారిగా తయారుచేస్తారు. ఇప్పుడు మీరు దైవీ గుణాలను ధారణ చేస్తూ ఉంటారు. అప్పుడు భారత్ లో దైవీ

రాజ్యము ఏర్పడుతుంది. ఇప్పుడు ఈ ప్రపంచం మారుతుంది.

మీరు అనంతమైన సన్యాసులు. వారిది హద్దు వైరాగ్యము. ఇది అనంతమైన వైరాగ్యము. మీరు మొత్తం పాత సృష్టినంతటినీ మరచి మీ తండ్రిని స్మృతి చేస్తూ వారసత్వాన్ని తీసుకుంటారు. తండ్రి అంటారు - నన్ను స్మృతి చేసినట్లయితే ఆ స్మృతి లేక యోగాగ్ని ద్వారా వికర్మలు వినాశనమవుతాయి. అప్పుడు మీరు వికర్మాజీతులుగా అవుతారు. ఎవరైనా నలుగురు-ఐదుగురు కలిసి వస్తే వారి ద్వారా ఫార్మ్ వేర్వేరుగా నింపించండి. తద్వారా వారు ఏ ధర్మానికి చెందినవారు? అనేది తెలుస్తుంది. అనేక ధర్మాలు, అనేక మతాలు ఉన్నాయి కదా. దేవీ-దేవతా ధర్మం వారికే బాణం తగులుతుంది. కరాచీలో సదా వేర్వేరుగా అర్థం చేయించేవారు. ఫార్మ్ నింపించే నియమం కూడా తప్పనిసరి. 7 రోజులు భట్టీలో కూర్చోవలసి ఉంటుంది ఎందుకంటే మహారోగులుగా అయిపోయారు. (భ్రమరి ఉదాహరణ) పిల్లలైన మీరు భ్రమరము. భూ-భూ చేసి తమ సమానంగా తయారుచేయాల్సి ఉంటుంది. దేవతా ధర్మం వారిదే అంటు కట్టడం జరుగుతుంది. పిల్లలు యుక్తులను కూడా నేర్చుకోవాలి. ఏడు రోజులు అర్థం చేసుకున్నప్పుడే మిలనం జరగగలదు మరియు మీపై రంగు కూడా అప్పుడే పడుతుంది. మీరందరూ బ్రహ్మాకుమారులు-కుమారీలు. ఇంతమంది బ్రహ్మాకుమారులు-కుమారీలు ఏమిటి? వీరు ఎవరు? అని కూడా మనుష్యులు అడగరు. అరే, ప్రజాపిత బ్రహ్మా సంతానము అంటే తప్పకుండా బ్రహ్మాకుమారులు-కుమారీలు అనే అంటారు కదా. వికారీ దృష్టి పడకూడదు. ఇది రాజయోగము, గాడ్ ఫాదర్లీ యూనివర్సిటీ. భగవానువాచ - నేను మిమ్మల్ని రాజులకే రాజులుగా తయారుచేస్తాను. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. వికర్మాజీతులుగా అయ్యేందుకు మొత్తం పాత ప్రపంచం పట్ల అనంతమైన వైరాగ్యం కలిగి, దానిని మరచి ఒక్క తండ్రి స్మృతిలో ఉండాలి.

2. భ్రమరము వలె జ్ఞానపు రంగును అంటించే సేవను చేయాలి. యుక్తిగా మహారోగులను నిరోగులుగా, నాస్తికులను ఆస్తికులుగా తయారుచేయాలి.

వరదానము:- సదా సాక్షి స్థితిలో స్థితులై నిర్లేప అవస్థను అనుభవం చేసుకునే సహజయోగీ భవ

ఎవరైతే దేహ సంబంధాలలో మరియు దేహంతో సాక్షిగా అనగా అతీతులుగా ఉంటారో, వారు ఈ పాత ప్రపంచం నుండి కూడా సాక్షిగా అయిపోతారు. వారు సంపర్కంలోకి వస్తున్నప్పటికీ, చూస్తున్నప్పటికీ సదా అతీతంగా మరియు ప్రియంగా ఉంటారు. ఇటువంటి స్థితియే సహజయోగీ అన్న అనుభవం చేయిస్తుంది. దీనినే కలిసి ఉంటూ కూడా నిర్లేపిగా ఉండడము అని అంటారు. ఆత్మ నిర్లేప కాదు కానీ ఆత్మాభిమానీ స్థితి నిర్లేప అనగా మాయ ప్రభావము లేక ఆకర్షణ నుండి అతీతంగా ఉంటుంది. ఆ అవస్థలో ఉండేవారు మాయ దాడి నుండి రక్షింపబడతారు.

స్లోగన్:- శుభ భావన మరియు శుభ కామన ద్వారా సూక్ష్మ సేవ చేసేవారే మహాన్ ఆత్మలు.

మాతేశ్వరిగారి మహావాక్యాలు

“పరమాత్మ ఒక్కరే మిగిలినవారంతా మనుష్య ఆత్మలు”

పరమాత్మ ఒక్కరేనని, వారు సర్వశక్తివంతుడు, అన్నీ తెలిసినవారు అని మొత్తం ప్రపంచానికి తెలుసు. ఆ మాటకొస్తే మేము పరమాత్మ సంతానము అని ప్రపంచమంతా అంటారు. పరమాత్మ ఒక్కరే, వారు ఏ ధర్మానికి చెందినవారైనా కానీ వారు కూడా పరమాత్మనే నమ్ముతారు. వారు కూడా స్వయాన్ని పరమాత్మ ద్వారా పంపించబడిన సందేశవాహకులుగా భావిస్తారు. అలాగే సందేశాన్ని తీసుకొని తమ-తమ ధర్మాలను స్థాపన చేస్తారు. ఏ విధంగానైతే గురు నానక్ కూడా పరమాత్మను ఏక్ ఓంకార్ సత్ నామ్ అంటూ ఎంతో మహిమ చేసారు. ఏక్ ఓంకార్ అంటే అర్థము -

పరమాత్మ ఒక్కరే. సత్ నామ్ అనగా వారి పేరు సత్యము, అంటే పరమాత్మ నామరూపాలు కలవారు, అవినాశీ, అకాలమూర్తి కూడా మరియు కర్తా పురుషుడు కూడా అనగా వారు స్వయం అకర్త అయినప్పటికీ బ్రహ్మ తనువు ద్వారా కర్తా పురుషునిగా కూడా అవుతారు. ఇప్పుడు ఈ మహిమ అంతా ఒక్క పరమాత్మునిదే, ఇప్పుడు మనుష్యులు ఇంత అర్థం చేసుకున్నప్పటికీ ఈశ్వరుడు సర్వత్రా ఉన్నారు అని అంటారు. ఆత్మనైన నేనే పరమాత్మ, ఒకవేళ అందరూ పరమాత్మ అయినట్లయితే మరి ఏక్ ఓంకార్... ఈ మహిమ ఏ పరమాత్మకు చేస్తారు? పరమాత్మ ఒక్కరే అన్నదానికి ఇదే ఋజువు.

**2- "డైరెక్ట్ ఈశ్వరీయ జ్ఞానం ద్వారా సఫలత"**

మనకు ఈ అవినాశీ జ్ఞానమేదైతే లభిస్తుందో, అది డైరెక్ట్ గా జ్ఞానసాగరుడైన పరమాత్మ ద్వారా లభిస్తుంది. ఈ జ్ఞానాన్ని మనం ఈశ్వరీయ జ్ఞానము అని అంటాము ఎందుకంటే ఈ జ్ఞానం ద్వారా మనుష్యులు ఆదిమధ్యాంతాలు సుఖాన్ని పొందుతారు అనగా జన్మ-జన్మాంతరాలు దుఃఖపు బంధనాల నుండి విముక్తులవుతారు. కర్మబంధనంలోకి రారు అందుకే ఈ జ్ఞానాన్ని అవినాశీ జ్ఞానము అని అంటారు. ఇప్పుడు ఈ జ్ఞానం కేవలం ఒకే ఒక్క అవినాశీ పరమపిత పరమాత్మ ద్వారా మనకు ప్రాప్తిస్తుంది ఎందుకంటే వారు స్వయం అవినాశీగా ఉన్నారు. మిగిలిన మనుష్య ఆత్మలందరూ జనన-మరణాల చక్రంలోకి వచ్చేవారు, అందుకే వారి ద్వారా లభించిన జ్ఞానము మనల్ని కర్మ బంధనాల నుండి విముక్తులుగా చేసేది కాదు. దీని కారణంగా వారి జ్ఞానాన్ని మిథ్యా జ్ఞానము లేక వినాశీ జ్ఞానము అని అంటారు. కానీ ఈ దేవతలు సదా అమరులు ఎందుకంటే వీరు అవినాశీ పరమాత్మ ద్వారా ఈ అవినాశీ జ్ఞానాన్ని ప్రాప్తి చేసుకున్నారు, కావున దీని ద్వారా ఏమి ఋజువవుతుందంటే - పరమాత్మ కూడా ఒక్కరే, అలాగే వారి జ్ఞానం కూడా ఒక్కటే. ఈ జ్ఞానంలో రెండు ముఖ్యమైన విషయాలను బుద్ధిలో పెట్టుకోవాలి, ఒకటేమో - ఇందులో వికారీ కలియుగీ సాంగత్య దోషం నుండి దూరంగా ఉండాలి మరియు రెండవ విషయము - అశుద్ధమైన ఆహార-పానీయాలు మొదలైనవాటి పథ్యాన్ని ఉంచాలి. ఈ పథ్యం పాటించడం ద్వారానే జీవితం సఫలమవుతుంది. అచ్ఛా. ఓం శాంతి.